# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఆదివారం
5.04.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి





## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు




రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

8074124190
9618616110

## మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల

ప్రధాన సంపాదకులు

**Manasani Krishna Reddy**



# కేసీఆర్ క్యాంపు కార్యాలయం ముట్టడించిన డీసీసీ అధ్యక్షులు అంక్షారెడ్డి

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటంతో కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వెంటనే ఇవ్వాలని డిమాండ్**

**స్పందించకపోతే ఎర్రవల్లి ఫామ్ హౌజ్ ముట్టడిస్తామని హెచ్చరిక**

**ఎమ్మెల్యేగా కొనసాగేందుకు కేసీఆర్‌కు నైతిక హక్కు లేదని ఆగ్రహం**

**గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రావాలని డిమాండ్**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజలను గాలికి వదిలేసిన కేసీఆర్‌కు ఎమ్మెల్యేగా కొనసాగేందుకు నైతిక హక్కు లేదు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అంక్షారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో లేకుండా వ్యవహరిస్తున్న ఆయన తీరును తీవ్రంగా ఖండించారు. గజ్వేల్ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అంక్షారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు శనివారం కేసీఆర్ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ముందుగా పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బిగించి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కేసీఆర్ ఇప్పటికే రూ. 1.20 కోట్లకు పైగా వేతనం, అలవెన్సులు పొందినప్పటికీ ప్రజలకు సేవ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అంక్షారెడ్డి ఆరోపించారు. ప్రజల సొమ్మును వినియోగించుకుంటూ వారిని నిర్లక్ష్యం చేయడం అన్యాయమని విమర్శించారు. వెంటనే ఆయనను ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కుల పంపిణీ పూర్తిగా నిలిచిపోయిందని, ఇందుకు కేసీఆర్ నిర్లక్ష్యమే కారణమని స్పష్టం చేశారు. గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని, ముంపు బాధితులను నట్టేట ముంచారని ఎద్దేవా చేశారు. దమ్ముంటే నిర్వాసిత గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌ను ముట్టడించేందుకు వెనుకాడం అని హెచ్చరించారు. అలాగే కేసీఆర్ క్యాంపు కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపిస్తూ, జిల్లా కలెక్టర్ వెంటనే ఆ కార్యాలయాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, వెంకటేష్, జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఇతర నాయకులు సత్యలక్ష్మి యాదగిరి, సంతోష రాములు గౌడ్, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, సారిక శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, అస్గర్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ... ప్రజా బాట




**రైతు విద్యుత్ సమస్యలు, జాగ్రత్తలపై అవగాహనా కార్యక్రమం**

వాస్తవం : వీర్నపల్లి

వీర్నపల్లి మండల కేంద్రం లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట మరియు క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కర మార్గాలను వివరించారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ప్రభుత్వం చేపట్టిన ప్రజా బాటలో పరిష్కరించుకోవాలని తెలిపారు. విద్యుత్ లూజ్ కనెక్షన్ల నిర్వహణ, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు,విద్యుత్ పోల్ల ఏర్పాటు,యూనిఫామ్ ఎస్ఎల్ సి చార్జెస్,ఒక కిలోమీటరు ఉచిత విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటు,తడి చేతులతో విద్యుత్ లైన్స్ వైర్లని కలెక్షన్ ముట్టుకోరాదని, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజా బాట కార్యక్రమంలో మండల ఏఈ రమేష్ తెలియజేశారు.ఇట్టికార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు,విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గం

**కీసరి నరేశ్ గౌడ్**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యానికి విరుద్ధం**

**అభివృద్ధి చేయలేక అసహనంతో కాంగ్రెస్ నేతల దాడులు**



వాస్తవం : గజ్వేల్ ఆర్‌సి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం దుర్మార్గం, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కీసరి నరేశ్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఈ ఘటన జరిగిందని ఆయన ఆరోపించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎవరూ లేని సమయంలో దాడి జరిపి, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయడం ద్వారా రాజకీయ దుష్ప్రచారం చేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. అధికార మదంతో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్‌లో స్థానిక ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ నేతలు ఇలాంటి దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. రాజకీయాల్లో ఎవరికీ శాశ్వతం లేదని, ప్రతి చర్యకు ప్రజలే తగిన తీర్పు ఇస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శేఖర్, గూడూరి ప్రశాంత్, గూగులోతు శివకుమార్, గూడూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




వాస్తవం : రామగిరి

కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో పన్నూరులో గల సాయిరాం గార్డెన్స్ లో యూకేజీ,5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన సాంస్కృతిక కూచిపూడి నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి,ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్,డైరెక్టర్స్ శ్రీధర్ బాబు,రంజిత్ రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెర్లుమద్దిలో విద్యుత్ శాఖ

**రైతు పొలం బాట అవగాహన సదస్సు**



వాస్తవం : ముస్తాబాద్

రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్ది గ్రామంలో ఎన్ పీడీసీఎల్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "విద్యుత్ శాఖ –రైతు పొలం బాట అవగాహన సదస్సు" కార్యక్రమాన్ని సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ సి ఆపరేషన్ ఎన్ పీడీసీఎల్ రాజన్న సిరిసిల్లా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. విద్యుత్ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ఉపయోగకరమని, రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టి కి వస్తే వెంటనే పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఈ ఆపరేషన్ అశోక్, ఏ డీ ఈ శ్రీనివాసులు, ఏ ఈ ముస్తాబాద్ విష్ణు తేజ, ఎల్ ఐ శ్రీనివాస్, లైన్మెన్ రాంబాబు, అసిస్టెంట్ హెల్పర్ వెంగలిరెడ్డి గ్రామ కార్యదర్శి సౌజన్య వార్డు సభ్యులు రాములు, మహేష్, రూప, రాజు, మంజుల దేవయ్య, రాజలింగయ్య,విష్ణు, తిరుపతి, దివ్య--స్వామి, కనకవ్వ--శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

వాస్తవం



# అంగన్వాడి కేంద్రంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

## అంగన్వాడి టీచర్ పెండ్యాల, విమల కృష్ణ కుమారీ



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గ మండలం మురుమూరు, టి టి ఎస్ అంతర్గాం అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ అలేఖ్య పటేల్ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప, ఆంగోత్ రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం టిటి ఎస్ అంతర్గం అంగన్వాడి కేంద్రానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ పిల్లలతో కలిసి భోజనం చేసి భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల, కృష్ణ కుమారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన బాలల హక్కులను దృష్టిలో పెట్టుకొని బాలికలు ఎదుర్కొంటున్నటు వంటి సమస్యలను వివిధ శాఖలకు సంబంధించిన బాల బాలికలకు సంబంధించిన పథకాలను హక్కులను అందించుటకు ప్రముఖ పాత్ర పోషిస్తుంది. గ్రామస్థాయి బాలల గ్రామ సమాగ్రాభివృద్ధి కి తోడు పడుతుందని నేటి బాలులే రేపటి పౌరులు అనే నినాదం బాలల బాలల హక్కులు ఉల్లంఘించకూడదని ఈ మహిళలు ,పిల్లలు,దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ద్వారా కమిటీ వేయడం జరిగిందని అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల, గరిమెళ్ళ కృష్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, మగ్గిడి స్వరూప- శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల, గరిమెళ్ళ కృష్ణకుమారి, చైర్మన్ ఆంగోత్ రవికుమార్ నాయక్ ,చైర్మన్ సువర్ణ, సూపర్వైజర్ కన్వీనర్, లలిత, ప్రధానోపాధ్యాయులు బాలకు వశీక రెడ్డి, సభ్యులు బాధర వేణి స్రవంతి, గొర్రె రవళి, యాదండ్ల జ్యోతి, శ్యామల కొమురయ్య, బి. శారద ,గోనె నరసయ్య, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ బోయ వెంకట్, గర్భిణీలు, బాలింతలు, కమిటీ సభ్యులు ,తల్లులు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం మండలంలోఅదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వాస్తవం : కాటారం

జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బొప్పారం ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, లోపలి రోగుల పరిస్థితి, మందుల పంపిణీ, గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ టీకా, ఇతర వ్యాధి నిరోధక టీకాలు, ప్రసవాల నిర్వహణపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు.రోగులతో నేరుగా మాట్లాడి సేవల నాణ్యతపై అభిప్రాయాలు సేకరించారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణ సేవలను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ టీకా తీసుకోవాలని, తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు రావాలని తెలిపారు.టీకా తీసుకునే రోజు బాలికలు భోజనం లేదా అల్పాహారం తీసుకుని రావాలని, తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు వెంట ఉండాలని సూచించారు. అనంతరం మండలంలోని చిదనేపల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ పొందుతున్న మహిళలను కలిసి, వారు నేర్చుకున్న నైపుణ్యాలను ప్రాక్టికల్‌గా ప్రదర్శింపజేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వీరస్వామి, వైద్యాధికారిణి మౌనిక, గ్రామ కార్యదర్శి షకీర్ ఖాన్, సర్పంచ్ జగదీశ్వర్, కార్యదర్శి దేవేందర్, నర్స్ కృపావరం, మహిళా ఆరోగ్య సహాయకులు జాడి శ్యామల, సుజాత, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గొల్లవాడలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని గారెపల్లి గొల్లవాడలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, పశుపోషకులకు టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సహాయ సంచాలకుడు డాక్టర్ గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ- గాలికుంటు వ్యాధి ఒక అంటువ్యాధి అని, ఇది పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో ప్రధానంగా ఓ, ఏ, ఆసియా-ఒకటి రకాల వల్ల వ్యాప్తి చెందుతుందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల పశువుల్లో మరణాలు తక్కువగా ఉన్నప్పటికీ, పాలు దిగుబడి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు.పశువులకు అధిక జ్వరం,నోరు, కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి నుంచి చొంగ కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందన్నారు.వ్యాధి నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, నాలుగు నెలల వయస్సు దాటిన దూడలు, పెద్ద పశువులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని సూచించారు. వ్యాధి సోకిన పశువులను వెంటనే వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ ఉపయోగించాలని తెలిపారు.ఈ సంవత్సరంలో కూడా ఉచిత టీకాల కార్యక్రమం కింద పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, మూడు నెలల వయస్సు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించి, చెవిపోగు ద్వారా గుర్తింపు పొందించి, వివరాలను భారత పశుధన్ అనువర్తనంలో నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎర్నాకులంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వాస్తవం : రామగిరి

కేరళ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని మంథని నియోజకవర్గానికి చెందిన నాయకులు శనివారం కేరళ లోని ఎర్నాకులం లో తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి ప్రచారానికి బయలుదేరారు. ఈ ప్రచార బృందంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,కమన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎన్.అన్వర్,ఎల్లె రామ్మూర్తి,చంద్రపాల్,ఇనగంటి రామారావు,పీట్ల గోపాల్,అంబీరు శ్రీనివాస్,తీగల సమ్మయ్య,ఎరుకల ఓదెలు,అస్లాం తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# జనాభా గణనపై తహసీల్దార్ గ్రామాలలో పర్యటన



వాస్తవం : రామగిరి

రామగిరి మండల తాహసీల్దార్ పర్నాంది.సుమన్ శనివారం పలు గ్రామాలలో పర్యటించారు. జనాభా గణనపై సర్వే నిర్వహించడానికి ఆయన ముందస్తుగా రత్నాపూర్,నాగపల్లి,లద్నాపూర్, గ్రామాలలో పర్యటించారు.ప్రతి గ్రామంలో జనాభా లెక్కలు చేయాలంటే,ముందుగా బ్లాకులు ఏర్పాటు చేస్తారు.సుమారు 700 నుండి 800 జనాభా మధ్య ఒక బ్లాక్ ను ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా మండల స్టాటికల్ ఆఫీసర్ అల్వాల రమ్యతో కలిసి ఆయా గ్రామ పంచాయతీలలో నీ వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమ పీవీరావు,వనం రామచందర్ రావు,కొండవేన దివ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుటుంబ సభ్యులు



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలోని ప్రజాపక్షం సీనియర్ రిపోర్టర్ దురా ప్రసాద్ తండ్రి రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది అతని జ్ఞాపకార్థం శనివారం 2 వ వర్ధంతి సందర్భంగా మంచిర్యాల రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఉన్న అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. చనిపోయిన వ్యక్తులు భౌతికంగా మనకు కనిపించకపోయినా తమతో ఉన్న బంధాలు అనుబంధాలు జ్ఞాపకాలు ఎప్పటికీ మనతో ఉంటాయని వారి పేరు మీద వారి శక్తి మేరకు సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు వంటివి నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుమారులు బాలరాజు దురా ప్రసాద్ శ్రీనివాస్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

తెలుపుకున్న నాయకులు

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అద్దంకి

పాత్ర మరువరానిది

జాతీయ మాల మహానాడు జిల్లా


అధ్యక్షులు...తోటమల్ల రమణ మూర్తి



వాస్తవం : చర్ల

అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలను స్థానిక మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్ పాత్ర మరువలేనిదని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణా రావు కొనియాడారు.శనివారం ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాల మహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మాల మహానాడు మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు ముందుగా కేక్ కట్ చేసుకుని ఒకరినొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాలలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ క్రియాశీలకంగా పనిచేశారని,ముఖ్యంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో అనేకమంది మేధావులతో కలిసి ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో అద్దంకి దయాకర్ పాత్ర మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కారంపూడి సాల్మన్ రాజ్, మండల ప్రచార కార్యదర్శి కొంగూరు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు తోటమల్ల కృష్ణారావు, మండల కమిటీ సభ్యులు ఇప్పా ప్రభుదాస్, మేడబత్తిని గోవర్ధన్, పరవా బాలరాజు పాల్గొన్నారు.

# కేతనపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా సంధ్యారాణి డిఆర్ రాజా రమేష్‌కు సన్మానం



వాసం : చెన్నూర్ ఆర్సి

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని ఈ రోజు క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక ఆయన సందర్భంగా గోదేసెల సంధ్యరాణీ, డి ఆర్. రాజా రమేష్ అన్న కీ కోటపల్లి మండల సోషల్ మీడియా బాపు నాయక్. రాజ్ కుమార్ యాదవ్. ఆకుదారి చందు సంపత్ కుమార్, గారే రాజేష్ దుర్గం తిరుపతి జంజర్ల ప్రకాష్ లాపాక సంతోష్ సల్మానం చేయటం జరిగినది.

# గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వాగత తోరణం



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణచంద ;మండలంలోని మునిపెల్లి ఎక్స్ రోడ్ వద్ద సర్పంచ్ మరియు గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో శనివారం స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. మునిపెల్లిలో శివదత్తసాయినాథ ఆలయం,గోదావరి నది ఒడ్డున గల శివగణపతి ఆలయం,పురాతన రాతి శివలింగాలు,గీతాశ్రమం ఉండటం వలన అనేక మంది భక్తులు మునిపెల్లికి వస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో భక్తులు,సంధర్శకుల సౌకర్యార్థం ఈ స్వాగత తోరణం ఏర్పాటు చేసినట్లు మునిపెల్లి సర్పంచ్ మేడిపెల్లి సునీత మరియు గ్రామాభివృద్ధి కమిటి తెలిపింది. అలాగే రాబోవు గోదావరి పుష్కరాలకు కొరకు భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి, మాజి సర్పంచులు మేడిపెల్లి గంగాధర్,కమల్ కోట వెంకట్ రెడ్డి, విడిసి సభ్యులు మేదరి భూమేష్ ,దొడ హరీష్,మేడిపెల్లి నవీన్ తదితరులు ఉన్నారు.

# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఇటువల గుండెపోటుతో మరణించిన బోడ యాదగిరి కుటుంబానికి తిరుమలగిరి జిల్లాపరిషత్ పాఠశాల లో చదువుకున్న 2006-07 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు, తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు శనివారం నాడు యాదగిరి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిన్ననాటి మిత్రుడి అకాల మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేసారు. స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూతగా 45,000/- వేల రూపాయలను యాదగిరి తల్లికి అందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు టి ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీనివాస్, మిత్రులు గిరిబాబు, గఫార్, శంకర్, రంజిత్, నాగరాజు, జగన్, అర్జున్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో శనివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు అందించడం జరుగుతుందని ఆది శ్రీనివాస వెల్లడించారు.ఈకార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



వాస్తవం : మాడుగులపల్లి

మాడుగులపల్లి మండలం ధర్మాపురం గ్రామానికి చెందిన సర్నాల సైదులు యాదవ్ కుమారుని వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నూతన వధూ వరులను నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరై ఆశీర్వదించారు.ఆయన వెంట గోపాలపురం సర్పంచ్ వీరబోయిన నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు చింత రెడ్డి యాదగిరి రెడ్డి, బోడ యాదయ్య, కన్నెబోయిన నాగరాజు, బారెడ్డి రామంజి రెడ్డి,చందా గోవిందరెడ్డి, మల్లికంటి గోపాల్, కన్నెబోయిన భీమరాజు, కొత్త మల్లయ్య తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

# ఇసుక వాహనాలపై అవగాహన కార్యక్రమం




వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తాసిల్దార్ సుజాత ఆధ్వర్యంలో "మన ఇసుక వాహనాలు"పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సర్పంచులు, ఇసుక ట్రాక్టర్ యజమానులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా మైనింగ్ అధికారి క్రాంతికుమార్ మాట్లాడుతూ, మండలంలో రెండు ఇసుక విస్తరణలు --- వెంకటాపురం మరియు పదిర --- ఉన్నాయని తెలిపారు. అవసరమున్న వాహన యజమానులు "ఇసుక వాహనం" యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.అలాగే ఇసుక వినియోగదారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని, బుకింగ్ నుంచి డెలివరీ వరకు జరిగే ప్రక్రియపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, ఎమ్మార్వో సుజాత, మైనింగ్ శాఖ అధికారులు పాల్గొని మార్గదర్శకాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు, వాహన యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు

## రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ

వాస్తవం : కాటారం

కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని రన్ ఫర్ జీసస్ మరియు సిలువ సువార్త యాత్ర శాంతి ర్యాలీ నిర్వహించారు. ఐదు మండలాలకు చెందిన పాస్టర్లు, క్రైస్తవులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, కాంగ్రెస్ మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేములూరు ప్రభాకర్ రెడ్డి, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జనగం కరుణాకర్ రావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు వై. సుందర్ రావు మాట్లాడుతూ– యేసు క్రీస్తు ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీక అని, ఆయన సిలువ మరణం, పునరుత్థానం మానవాళి విమోచనకు సంకేతమని తెలిపారు. సమాజంలో మానవత్వ విలువలను పెంపొందించడంలో క్రీస్తు బోధనలు



కీలకమని పేర్కొన్నారు.ర్యాలీలో పాల్గొన్న వారు నినాదాలు చేస్తూ రాష్ట్ర, దేశ ప్రజల క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రాము, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీమల రాజు, నాయకులు నాయిని శ్రీనివాస్, మారుపాక రాజేంద్ర ప్రసాద్, బీరెల్లి మహేష్, రవి, రవి దానియేలు, డేవిడ్ మార్క్, పి. జోషి, ప్రకాష్, బన్సిలాల్, సామ్యేల్, పాస్టర్ రూబెన్, తిమోతి, లూకా తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ దాస్‌పేట కోరుట్లపేట మధ్య దెబ్బతిన్న రహదారి



## ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని కిషన్ దాస్‌పేట నుండి కోరుట్లపేటకు వెళ్లే లింకు రహదారి దయనీయ స్థితికి చేరింది. గత వర్షాకాలంలో రోడ్డు తీవ్రంగా దెబ్బతినడంతో ఇప్పటివరకు పంచాయతీరాజ్ శాఖ మరమ్మతులు చేపట్టకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది.ఈ రహదారి ఎప్పుడూ రద్దీగా ఉండే మార్గం కావడంతో రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల కోసం రాకపోకలు సాగించే రైతులు ఇబ్బందులు పడుతున్నారు.మరోసారి వర్షాలు పడితే రహదారి పూర్తిగా దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ప్యూరిఫైర్ వితరణ

వాస్తవం : కోనరావుపేట

కెనడాలో స్థిరపడ్డ కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన డాక్టర్ తాటిపల్లి అనురాగ్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ. 12 వేల విలువైన వాటర్ ప్యూరిఫైర్ వితరణ చేశారు.ఈ వాటర్ ప్యూరీఫైర్ ను గ్రామ సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ , మండల విద్యాధికారి మురళీ నాయక్, ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తాటిపల్లి అనురాగ్ సేవలను కొనియాడారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు త్రాగునీటి కి పడుతున్న ఇబ్బందిని ప్రధానోపాధ్యాయులు జంగిటి రాజు తన మిత్రుడైన వల్లంపట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటకం శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన కెనడా లో స్థిరపడిన తన మేనల్లుడైన తాటిపల్లి అనురాగ్ దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన అనురాగ్ ప్యూరీఫైర్ వితరణ చేశారు.గతంలో తాటిపల్లి అనురాగ్ మండలంలోని నిమ్మపల్లి ప్రభు



త్వ ప్రాథమిక పాఠశాల లక్ష ఇరవై వేలు విలువైన వాటర్ ప్లాంట్, కంప్యూటర్, ప్రింటర్ వితరణ చేయడం గమనార్హం. ఈ సందర్భంగా పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు అనురాగ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



## ఈడి చిరంజీవి

వాస్తవం : జైపూర్

జైపూర్: సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి)లోని ప్రాణహిత గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 14న జరగనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల నిర్వహణకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా, నిర్వహణాత్మకంగా నిర్వహించాలని నిర్వాహక సభ్యులను సూచించారు. వేడుకలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, విధి విధానాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యులు పూర్తి మద్దతు తెలిపారు. వేడుకలను విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో ఎస్టిపిపి జిఎం శ్రీ ఎం. నరసింహా రావు, జిఎం (పిసిఎస్) డ (ఓ డ ఎం) శ్రీ ఎం. మదన్ మోహన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ సంఘాల లైజన్ అధికారులు, అధ్యక్షులు, సభ్యులు, వివిధ విభాగాల అధిపతులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగూర్ జలాలు సాగు, త్రాగుకు ఇవ్వాలి

**ధరణి భూ సమస్యలు పరిస్కారం చేయని**
**రెవెన్యూ అధికారులపై చర్యలేవి**
**రైతుల సమస్యలపై ఉద్యమం**
**రైతు సంగం జిల్లా 3వ మహాసభలను**
**జయప్రదం చేయండి**
**రైతు సంగం రాష్ట్ర నాయకులు**
**గొల్లపల్లి జయరాజు**

వాస్తవం : సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ధరణి భూ సమస్యలు పరిస్కారం చేయని రెవిన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతు సంగం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ను డిమాండ్ చేశారు.నేడు సంగారెడ్డి జిల్లా కేంద్రం లో జరిగిన రైతు సంగం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ సింగూర్ జలాలు సాగు,త్రాగు కు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాల వల్ల దేశం, రాష్ట్రంలో రైతాంగాన్ని కాపాడటానికి, వ్యవసాయాన్ని రక్షించడానికి, ఉద్యమాలను రూపకల్పన చేయటానికి కొండాపూర్ లో ఏప్రిల్ 20,21 తేదీల్లో జరుగుతున్న తెలంగాణ రైతు సంఘం 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. దేశంలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపైన ఆధారపడి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం




బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.53 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా.. దానిలో వ్యవసాయానికి కేవలం రూ.1.60లక్షల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయటం కోసం విద్యుత్ సవరణ చట్టం, ఎరువులపై సబ్సిడీని ఎత్తివేయడం, యూరియాని రైతులకి అందుబాటులో లేకుండా చేయడం, రైతులకు బీమా సౌకర్యం లేకుండా చేయటం వంటి రైతు వ్యతిరేక విధానాలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల రైతాంగం దివాళా తీసే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ధరణి భూ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రైతు సంగం జిల్లా అధ్యక్షులు రాజయ్య,కార్యదర్శి యాదవ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,సహాయ కార్యదర్శి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారి సేవలను కొనియాడారు.ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా, అనేక సార్లు కేంద్ర మంత్రిగా వ్యవహరించి పేద బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు అనేక రకాలుగా కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ ఈ. అనిత మాట్లాడుతూ... బాబూ జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర మరియు ఆయన చేసిన పనులను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా నైనా దేవి, డాక్టర్ వడ్నాల చంద్రమౌళి, జి విజయ, డాక్టర్ సబీహ్ ఫాతిమా, బి సుధా మాధురి, కుమారస్వామి, కే రాజ్యలక్ష్మి, వి శ్రీనివాస్, సిహెచ్ రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండా చరణ్

ఐదు గ్రామ పంచాయతీలను విలీనశీ చెయ్యాలి

భద్రాచలం పట్టణంలో ఇసుక ర్యాంపుని ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ పార్లమెంట్ జోన్ ఇంచార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు




వాస్తవం : భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శిగా కొండా చరణ్ ను శనివారం జిల్లా అధ్యక్షుడు కొల్లపూడి ప్రవీణ్ అధ్యక్షతన నియమించారు. స్థానిక భద్రాచలం కేంద్రంలోని బీఎస్పి కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంటు జోన్ ఇంచార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ సిద్ధాంతాలపై వివరించారు.అసమానతలు, అణచివేతలు, దొరల గడీల పాలన నుంచి, విముక్తి కోరుతూ వరంగల్ లో ఏప్రిల్ 14 న జరిగే బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్నీ ప్రజలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా పాలక పక్షాల నిర్లక్ష్యానికి గురవుతున్న భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై బహుజన సమాజ్ పార్టీ రానున్న కాలంలో ఉద్యమిస్తుందని అన్నారు ఐదు గ్రామ పంచాయతీలను విలీనశీ చెయ్యాలనీ మాడ వీధులు విస్తరణలో ఇల్లు షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ పునరావాసం కల్పించాలనీ భద్రాచలం పట్టణంలో ఇసుక ర్యాంపుని ఏర్పాటు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ చెప్పినట్లు, "ఏ వర్గానికి ఎంత జనాభా ఉంటే, ఆ వర్గానికి అంత వాటా ఉండాలనీ భద్రాచలంలో అత్యధికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రం పేరుతో కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా, ఇక్కడి స్థానిక బహుజన బిడ్డల బతుకులు మాత్రం చీకట్లోనే ఉన్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తాండ్ర వెంకటేశ్వరరావు సమక్షంలో జిల్లా అధ్యక్షులు కొల్లపూడి ప్రవీణ్ జిల్లా కమిటీలో నియామకాలు చేపట్టడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షులుగా పాక వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండ చరణ్, జిల్లా కోశాధికారిగా గూగులోత్ సరోజా జిల్లా ఈసి మెంబర్ బొమ్మెర రాంబాబు లను నియామకం చేశారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్లపూడి ప్రవీణ్ కుమార్, బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గం నాయకులు జక్కా వెంకట్ , చెన్నం మోహన్, ఎస్.కె జహీరుద్దీన్ భాష, మైనం ఉమామహేశ్వరరావు, కొండా ప్రమోద్, పాయల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ నిర్మాణ బాధితులకు నష్టపరిహారం పెంచాలి



మా భూములను వ్యవసాయేతర భూములుగా గుర్తించండి

రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్‌లో బాధితుల మొర

వాస్తవం : వేములవాడ రూరల్

రైల్వే లైన్ నిర్మాణ బాధితులకు న్యాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ని శనివారం కలిసిన రైల్వే బాధితులు వినతి పత్రం సమర్పించి మొర పెట్టుకున్నారు.వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రతిపాదిత రైల్వే లైన్ నిర్మాణంలో నాంపల్లి, శాత్రాజుపల్లి, లక్ష్మీపురం, అయ్యోరిపల్లి వార్డులకు చెందిన బాధితులు కలెక్టరేట్‌కు చేరుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ?ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. రైల్వే లైన్ కోసం సేకరిస్తున్న తమ భూములను రికార్డుల్లో వ్యవసాయ భూములు గా నమోదు చేశారని, దీనివల్ల తమకు అందే నష్టపరిహారం చాలా తక్కువ మొత్తంలో వస్తోందని అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు.తాము ఎంతో కష్టపడి, కూలీనాలీ చేసి సంపాదించిన డబ్బుతో ఆ భూములను కొనుగోలు చేశామని, ఇప్పుడు తక్కువ పరిహారం అందడం వల్ల తమ కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను వెంటనే వ్యవసాయేతర భూములు గా గుర్తించి, ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారాన్ని పెంచి అందించాలని కోరారు. బాధితుల్లో అత్యధికులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని, ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని తమకు అండగా నిలవాలని విన్నవించారు. ?ఈ కార్యక్రమంలో నాంపల్లి, శాత్రాజుపల్లి, లక్ష్మీపురం, అయ్యోరిపల్లి గ్రామాలకు చెందిన రైల్వే బాధితులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలి


ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి



వాస్తవం : వేములవాడ

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని వేములవాడ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సంఘం వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మరియు సమాన హక్కుల సాధనలో చేసిన సేవలు అమూల్యమైనవని అన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వేములవాడ డివిజన్ కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే యువతకు ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి గురించి అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ విషయాన్ని పరిశీలించి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు దుమ్ము ఆనంద్, దళిత సంఘాల నాయకులు బొడ్డు రాములు, బొడ్డు నారాయణ, గసికంటి ప్రభాకర్, ఆవునూరి ప్రభాకర్, గుండ థామస్, ఎలగందుల బిక్షపతి, ఎరెల్లి నారాయణ, మూలే కిషోర్, టీచర్స్ ప్యారం లక్ష్మీనారాయణ, దీకొండ విజయ్ కుమార్, మల్యాల రామస్వామి, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీధర్, సామర్ల ప్రతాప్ నాయకులు తిరుపతి, బాబు,ప్రసాద్,ప్రవీణ్ కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

# ఇందారం గ్రామంలో లక్ష్మీ గణపతి నూతన రైస్ మిల్ ప్రారంభం



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం, ఇందారం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమలే బాటవేస్తాయని రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఏర్పాటు చేసిన లక్ష్మీ గణపతి నూతన రైస్ మిల్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి రిబ్బన్ కట్ చేసి, మిల్ యంత్రాంగాన్ని పరిశీలించారు. అనంతరం యజమానులను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి రైస్ మిల్లులు స్థాపించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. రైతులు పండించే ధాన్యాన్ని సమీపంలోనే మిల్లింగ్ చేయడం వల్ల రవాణా ఖర్చులు తగ్గి, సమయపాలనతో పాటు మెరుగైన ధరలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అనేక రకాల ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందిస్తోందని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో కొత్తగా రైస్ మిల్ ప్రారంభం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



దండేవేన సంధ్య-బానేష్

వాస్తవం : మంథని

శనివారం మంథని మండలం గుంజపడుగు 6వ వార్డులో ఎ సీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మంథని అభివృద్ధి ప్రదాత దుద్దిల శ్రీధర్ బాబు కృషితో గుంజపడుగు గ్రామానికి 10 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులు మంజూరు కావడం జరిగింది నిధులతో గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన దండేవేనా సంధ్యా బానేష్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుక లక్ష్మి సదానందం,వార్డ్ సభ్యులు కాసిపేట తిరుపతి,శనిగారపు సుమలత,దేవరకొండ పోచం,దొడ్డిపట్ల శంకర్,బండి ఓదెలు పాల్గొన్నారు.

# సమాజ భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు

## జిల్లా ఎస్పీ మహేష్ బిగితేతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : రుద్రంగి

రుద్రంగి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను శనివారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన మార్గం గోపిని జిల్లా ఎస్పీ, ప్రభుత్వవిప్ లు అభినందించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,ఒక్క సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని గతంతో పోల్చితే ప్రస్తుతం పోలీసింగ్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసు శాఖ నేరాల నియంత్రణలో ముందుకు సాగుతోందన్నారు.నేరాలను ముందుగా నివారించడంతో పాటు,కేసుల చేదనలో కూడా సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయన్నారు.ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో



సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడమే కాకుండా, జరిగిన ఘటనలపై వేగంగా దర్యాప్తు చేయడంలో కూడా ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.ప్రజల సహకారంతో ప్రతి గ్రామం, ప్రతి వీధిలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగితే సమాజం మరింత సురక్షితంగా మారుతుందని అన్నారు. అనంతరం ప్రయాణికుల సౌకర్యార్థం రుద్రంగి లోని ఇందిరా చౌక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్‌ను ప్రారంభించారు.ఈబస్ స్టాండ్ ప్రారంభంతో మండలంలోని ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని,గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే ప్రయ.

# ఇందిరమ్మ రాజ్యం అంటూ దాడులకు పాల్పడడం సిగ్గుచేటు



హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పై దాడులకు ఉసిగొల్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, సతీష్ కుమార్ విమర్శించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేసీఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుషమైన చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. శనివారం ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ల ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోందన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన గుండా రాజ్యాన్ని నడిపిస్తున్నాడని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం బాధాకరమన్నారు. డిసిసి అధ్యక్షురాలి హోదాలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడడం ఆంక్ష రెడ్డి కి తగదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపక్ష ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల పైకి కార్యకర్తలను ఉసిగొల్పడం ఆయన గుండా గిరికి నిదర్శనం అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# మంథనిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

## ఎంసిపిఎఫ్ అధ్యక్షుడు ఐతు డేవిడ్

వాస్తవం : మంథని

మంథని మున్సిపల్ పరిధిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ను మంథని మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమం ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీగా బయలుదేరి ఏసుక్రీస్తు ప్రేమ సహనం త్యాగం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని చాటి చెబుతూ ప్రతి ఒకరు ఒకరు ప్రేమ సహనం తో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం పాలు పొంది విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎంసిపిఎఫ్ వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం ఎరుకలగూడెంలోని బెతేల్ గోస్పెల్ ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సన్ రైజు హాస్పిటల్ యజమాన్యం సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరమును ఎస్సిసిల్ లీగల్ అడ్వైజర్ ప్రముఖ న్యాయవాది చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం ను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,నాయకులు ఆర్డీఏ మెంబెర్ సురేష్,విద్యుత్ మండలి సలహాదారులు కాచే శశిభూషన్,మాజీ ఏఎంసీ అజీమ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, కౌన్సిలర్లు వంశీ మాట్లాడుతూ... మన భారతదేశంలో శాంతి సమాధానాలు ఉన్నాయని గుడ్ ఫ్రైడే సందర్భంగా వారు క్రైస్తవ సోదరులకు శుభాకాం



క్షలు తెలియజేశారు.మేము ఇలాంటి కార్యక్రమాలు చేస్తే సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జ్ అరెల్లి కిరణ్ కుమార్ గౌడ్,ఎరుకలి రమేష్, జంబోజు సమ్మయ్య,మంథని నియోజకవర్గ ఎంసిపిఎఫ్ గౌరవ అధ్యక్షులు అయితు ఎలీషా,అధ్యక్షుడు ఐదు డేవిడ్,వైస్ ప్రెసిడెంట్ జయరాజ్,జాయింటు సెక్రెటరీ జోషి,ట్రెజరర్ దైవ కృపాకర్, ఐతు లూక,ఐతు దయాకర్ మెడగోని వెంకటేష్ గౌడ్ ఐ కేరు హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్.రంజితకుమార్ తో పాటు పది మండలాల పాస్టర్స్,సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్స్ రమణి,దేవా,శ్రీను, ఇన్చార్జ్ సతీష్,తిరుపతి,సిబ్బంది అధిక సంఖ్యలో క్రైస్తవులు పాలు పొందారు. మెగా ఉచిత వైద్య శిబిరం లో మందులు ఉచితంగా పంపిణీ చేసి సహకరించిన సన్ రైజు హాస్పిటల్ యజమాన్యం కు క్రైస్తవ సోదరులు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులను కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.యాసంగి సీజన్ సందర్భంగా జిల్లా లోని 22 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 93 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, సంఘాల కార్యదర్శులు, సెంటర్ ల ఇంఛార్జిలు, ట్యాబ్ ఆపరేటర్లతో కొనుగోలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం అదనపు కలెక్టర్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.... ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పించాలని, కొనుగోలు కు సంబంధించిన పరికరాలను సమకూర్చుకోవాలని, నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ నెల మొదటి వారంలో కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్ని బ్యాగ్స్ సమకూర్చాల





ని, కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. శిక్షణలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పనుల్లో భద్రతా పరికరాలు తప్పనిసరి

## ఎన్ పి డీ సీఎల్ చీఫ్ ఇంజనీర్ అశోక్

వాస్తవం : సిరిసిల్ల

విద్యుత్ రంగంలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా పరికరాలు వినియోగించడం కచ్చితంగా పాటించాల్సిన నియమమని ఎన్ పి డీసీఎల్ సి చీఫ్ ఇంజనీర్ అశోక్ స్పష్టంగా పేర్కొన్నారు. సిరిసిల్ల సర్కిల్ పరిధిలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అశోక్ విద్యుత్ భద్రత, వినియోగదారుల సేవలు, వ్యవస్థ మెరుగుదలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు, ఆపరేషన్ మెయింటెనెన్స్ సిబ్బందికి భద్రతపై అవగాహన కల్పించేందుకు "పెప్ టాక్" కార్యక్రమం నిర్వహించారు. డివిజనల్ ఇంజనీర్ అంజయ్య ఆధ్వర్యంలో 33/11 కెవి శివనగర్ సబ్‌స్టేషన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది హెల్మెట్, హ్యాండ్ గ్లౌజ్, ఎర్త్ రాడ్ వంటి భద్రతా పరికరాలు తప్పనిసరిగా ధరించాలని, వాటిని లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయరాదని అశోక్ గట్టిగా హెచ్చరించారు. ప్రాణం అమూల్యమైనది -- ఉద్యోగుల భద్రత మా అగ్రప్రాధాన్యతని అశోక్ స్పష్టం చేశారు. ప్రతి రోజు ఉదయం సెక్షన్ కార్యాలయాల్లో "పెప్ టాక్" నిర్వహిస్తూ సిబ్బందికి భద్రతపై నిరంతర అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఉద్యోగి జీవితం విలువైనదని, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిన



బాధ్యత అందరిదని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారి సంతృప్తే ప్రధాన లక్ష్యంగా సేవలు అందించాలని సూచించారు. విద్యుత్ సేవల్లో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. సిరిసిల్ల పరిధిలో రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు "పొలం బాట -- ప్రజా బాట" కార్యక్రమాన్ని సీనియర్ ఇంజనీర్ బిక్షపతి నాయకత్వంలో విస్తృతంగా నిర్వహిస్తున్నామని అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వినియోగదారులు పాల్గొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముస్తాబాద్ మండలంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులతో నేరుగా మాట్లాడిన అధికారులు, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్ లు, వంగిన స్థంబాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లు వంటి సమస్యలను ప్రాధాన్యంగా గుర్తించి తక్షణమే సరిచేస్తామని హామీ ఇచ్చారు. వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా విద్యుత్ పనులు చేయకూడదని, ఏ సమస్య ఉన్నా వెంటనే విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. బోయినపల్లి సెక్షన్ కొత్తపేట, సిరిసిల్ల టౌన్-1 బోనాల, టౌన్-2 మారుపాక, వల్లంపట్ల, వేములవాడ వల్మిడి, వీర్నపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రైతులకు విద్యుత్ భద్రత, వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడం తమ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ముస్తాబాద్ సబ్‌స్టేషన్ తనిఖీ -- సాంకేతిక మెరుగుదలపై ముస్తాబాద్ 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను అశోక్ స్వయంగా తనిఖీ చేశారు. ట్రాన్స్ ఫార్మర్ లు, స్విచ్ యార్డ్, నిర్వహణ విధానాలు, భద్రతా చర్యలు, విద్యుత్ సరఫరా నాణ్యత, సాంకేతిక పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఓవర్‌లోడ్ ఫీడర్లు ఉన్నచో వెంటనే లోడ్ బదలాయింపు చేపట్టాలని,అవసరమైన చోట కొత్త బ్రేకర్లు ఏర్పాటు చేయాలని,విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచేందుకు సాంకేతిక చర్యలు తీసుకోవాలని ,అవసరాన్ని బట్టి పవర్ ట్రాన్స్ ఫార్మర్ ల సామర్థ్యాన్ని పెంచాలని అశోక్ అధికారులకు సూచించారు.

# అన్న దానానికి కుమారుడి జన్మదినానికి యాచకురాలు విరాళం

వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిత్యాన్నదానం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. వేములవాడ రాజన్న ఆలయం వద్ద యాచక వృత్తి చేసుకునే వంగల సుజాత అనేయాచకరాలు అన్నదానానికి స్ఫూర్తి చెంది హైదరాబాద్‌లో ఉంటున్న తనకుమారుడు ధర్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా అతనిపేర అన్నదానం చేయాలంటూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ కి రూ.1116 శనివారం అందించడం స్ఫూర్తి దాయకమని, నిజానికి రాజన్న దేవాలయం వద్ద యాచకురాలుగా ఉన్న ఈమె తన కుమారునిపై ఉన్న ప్రేమతో అన్నదానం చేయడానికి నిత్యం భక్తులనుండి సేకరించిన రూపాయిరూపాయి జమ చేస్తూ మిగతావారికి అన్నదానం చేయాలనే సంకల్పంతో తన కుమారుని పేరున ట్రస్ట్ ద్వారా అన్నదానానికి సహకరించినందుకు వారికి, వారి కుటుంబ సభ్యులకు రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఇలాగే ఎంతో మందికి స్ఫూర్తి కలిగి ఆడంబరా లకు ఖర్చు చేయకుండా, బీదలకు, అన్నార్తులకు నిర్వహించే అన్నదానం, వస్త్రదానం లాంటి కార్య క్రమాలకు ప్రోత్సాహం అందిస్తే ఎంతోమంది కడుపు నింపినవారం అవుతామని, ఇంకా ఎంతోమందికి ఆదర్శ వంతంగా ఉండేలా ఆలోచన చేయాలని ట్రస్ట్ సభ్యులు కొరుతున్నారు.



# ఇసుక రీచ్ లోకి ట్రాక్టర్ లను అనుమతించాలని

## ఎమ్మార్వో ఆఫీస్ ముందు బైటాయింపు



## ఉపాధిని కల్పించాలని ట్రాక్టర్ యజమానుల వేడుకోలు

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండల పరిధిలో ని నందపురం ఇసుక రిచ్ లోకి మా ట్రాక్టర్ లను రానివ్వట్లేదంటూ కొందరు ట్రాక్టర్ యజమానులు శనివారం నాడు తహసీల్దార్ కార్యాలయం ముందు బైటాయించారు. ఖాళీ ట్రాక్టర్ లను రోడ్డుపై నిలిపి నిరసన వ్యక్తం చేసారు. సాండ్ టాక్స్ అనుమతులున్నా అధికారులు అడ్డుపడుతున్నారని, తమ వాహనాలకు ఇసుక రవాణాకు సంబందించిన అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా తమ ట్రాక్టర్ లను అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో తాటిపాముల నుండి ఇసుక అనుమతులుండగా కొద్దిరోజుల నుండి ఆ రీచ్ ను నిలిపివేశారు. తద్వారా ఉపాధిని కోల్పోయామని అన్నారు. ఈ విషయం పై ఆర్డీఓ, ఎమ్మార్వో కు పలుమార్లు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. అప్పులు చేసి సాండ్ టాక్స్ ఫీజు కట్టమన్నారు. అధికారులు స్పందించకపోగా వాళ్లకు మేము చెప్పేదేమి లేదని మీ ట్రాక్టర్ లను నడపకండి, కావాలంటే మీరు కట్టిన డి డి లు తిరిగిచ్చేస్తామంటూ నిర్లక్ష్యం గా మాట్లాడుతున్నారని అన్నారు. పరిస్థితి ఇలానే ఉంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ట్రాక్టర్ ల ద్వారా ఉపాధిని కల్పించాలని కోరారు.

# ఫైర్ సేఫ్టీ మాక్ డ్రిల్

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో తెలంగాణ ప్రభుత్వంలో చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 2026" లో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో శనివారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రజా రక్షణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఫైర్ స్టేషన్ సిబ్బంది ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఫైర్ సేఫ్టీ డ్రిల్ ద్వారా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలి అనే విషయాలను ప్రాక్టికల్ గా వివరించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానం వంటి అంశాలను వివరించారు. ఫైర్ సిబ్బంది ఎస్పీఎఫ్ సిబ్బందితో కలిసి ప్రాక్టికల్‌గా ఫైర్ సేఫ్టీ పరికరాల వినియోగంపై ప్రదర్శన నిర్వహించారు. దేవస్థానానికి వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



వాస్తవం



# పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి

## పుస్తకాల నర్సింగ్ రావు

వాస్తవం : రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఈనెల 1 నుండి 10వ తేదీ వరకు చేపట్టిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ప్రజలు చేయూతనివ్వాలని రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు పిలుపునిచ్చారు. శనివారం రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ ప్రాంతంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా సిపిఐ నాయకులు పాల్గొని విరాళాల సేకరణ చేపట్టారు. రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ... భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకొని సమ సమాజ స్థాపనకు రాజీలేని పోరాటాలు చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు, అమరుల రక్తతర్పణంతో విజయాలు సాధించిందని చెప్పారు. సిపిఐ భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల హక్కులను, మరోవైపు కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం దారుణం అన్నారు. దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు మరింత బలపడాలని సూచించారు. ఈ మార్పును వామపక్ష ప్రజాతంత్ర శక్తులు కోరుకుంటున్నాయన్నారు. పార్టీ పటిష్టతకు తెలంగాణలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం లో భాగంగా పార్టీ కార్యకర్తలు ప్రజల సహాయం కోరుతూ ఇంటింటికి వస్తున్నారని పేర్కొన్నారు. వ్యాపారులు ఉద్యోగస్తులు అన్ని వర్గాల ప్రజలు తమ వంతుగా పార్టీకి విరాళాలు ఇచ్చి చేయూతను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రియాజ్, జే. ఆనంద్ గౌడ్, జె. విజయ్ ఆనంద్ గౌడ్, మునీశ్వరి, కే వాణి, జి. సత్యం, సయ్యద్ కాజా, ఎండి సిద్దిక్, జే. సదానంద గౌడ్, ఎండి సాబీర్, మౌనిక, జ్యోతి, ఊర్మిళ, బుజ్జి, అనిత, మధు, నాగార్జున, పుష్పా, శాంతమ్మ, ఖలీల్, వెంకట్రావు, రాణి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



వాస్తవం : చందుర్తి

చందర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం పూజ్య బాబూ జగ్జీవన్ రామ్ ముందస్తు జయంతి ఘనంగా నిర్వహించారు. బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ భారతదేశపు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేత అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ,కొరెపు శ్రీనివాస్,నాతరి నాగమణి,చింతల హరిష్మ , ఎగోళం మాధవి, యాస నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకోవాలి

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వాస్తవం : చందుర్తి

చందుర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా చెక్ పెట్టేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ రమేష్ సిబ్బంది ఉన్నారు.



# అధికారంతో విర్రవీగి దాడులకు పాల్పడడం తీవ్రమైన నేరం

## బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి

వాస్తవం : హుస్నాబాద్

అధికారం ఉంది కదా అని విర్రవీగి దాడులకు పాల్పడడం, ఉసిగొల్పడం వంటి చర్యలు తీవ్రమైన నేరంగా పరిగణించబడతాయని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండించారు. ఈ దాడిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తూ, అధికారం ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఒకవైపు మాది ప్రజా పాలన అని చెప్పూనే మరోవైపు గుండాగిరి చలాయిస్తూ దాడులకు దిగడం సరికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం గజ్వేల్ ను పూర్తిగా విస్మరించిందని, గతంలో మంజూరైన పనులు కూడా చేయలేని నిస్సహాయ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. గజ్వేల్ ప్రాంత బీఆర్ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తెలంగాణ కోసం ఉద్యమించిన నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని, కేసీఆర్ ప్రాతినిధ్యం వహించిన గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకత్వం బలంగా ఉందని, కొద్దిపాటి ఓట్ల మెజారిటీతో మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందనే విషయాన్ని వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభు త్వం ఉందన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు పై దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దాడులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆపకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి సుద్దాల చంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు అన్వర్ పాషా, సీనియర్ నాయకులు సూరంపల్లి పరశురాములు, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, గోపగోని అరవింద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్, కందుకూరి సతీష్ ఉన్నారు.

# దళితుల మసీహా బాబు జగ్జీవన్ రామ్

## ఆయనది నిరంతరాయ పార్లమెంటరీ జీవితం

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## దాసరి రమేష్

వాస్తవం : రాజేంద్రనగర్

అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ దళితుల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు కృషి చేసి దళితుల మసీహా (రక్షకుడు) గా పిలువబడే మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్ అన్నారు. ఈనెల 5వ తేదీన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఆరాంఘర్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా శనివారం ప్రేమావతి పేట్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి రమేష్, కో చైర్మన్ నందిగామ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్, కోశాధికారి పలుగు చెరువు మహేందర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ 1936లో బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన నాటి నుండి 1986లో ఆయన మరణించే వరకు పార్లమెంట్ సభ్యునిగా కొనసాగి దేశానికి సేవలందించారన్నారు. రికార్డు స్థాయిలో మంత్రి పదవులు, అత్యంత ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన రికార్డు ఆయన సొంతమని పేర్కొన్నారు. స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తర్వాత ఆయన దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పలువురు నాయకుల తోపాటు కుల సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని దాసరి రమేష్ పేర్కొన్నారు.



వాస్తవం



# ఎంపీ నిధులతో బోరు మంజూరు



వాస్తవం : చందుర్తి

వేసవికాలం దృష్ట్యా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ గౌడ సంఘ కులస్తులకు ప్రధాన సమస్య అయిన నీటి ఎద్దడిని నివారించడానికి ఎంపీ నిధులతో బోరు మంజూరు చేసి వేయడం జరిగిందని మండల బిజెపి అధ్యక్షుడు మెకిలే విజయేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విజయేందర్ మాట్లాడుతూ .... కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి గ్రామంలోని గౌడ సంఘం కులస్తులకు కావలసిన బోరు బావి ఏర్పాటుకు ఎంపీ నిధులు మంజూరు చేయగా వేయడం జరిగిందని దీనికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి పార్లమెంటు సభ్యులకు తెలియజేయడం జరిగిందని పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అల్లాడి రమేష్ , మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్ ,గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం సత్తయ్య ఉపాధ్యక్షులు జవ్వా గ్రామ సర్పంచ్ అసినిపర్తి శోభారాణి, ఉప సర్పంచ్ మేకల జలంధర్, మరియు వార్డ్ మెంబర్లు భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పోంశెట్టి రాకేష్ బూత్ అధ్యక్షులు, కుసుంబా లింగారావు, మండల కార్యదర్శి బద్దం తిరుమలరెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, బోర్ గాయ కమలాకర్, గోస్కుల కమలాకర్, సురేష్, దేవయ్య నాయకులు కార్యకర్తలు గౌడ సంఘ సోదరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం



వాస్తవం : వేములవాడ

వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు న్యాత నవీన్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, అలాగే పట్టణంలోని కౌన్సిలర్లందరికి శనివారం ఘనంగా సన్మానం నిర్వహించి మెమొంటోలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాత నవీన్ గారు మాట్లాడుతూ....వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ లసేవలు నిజంగా అభినందనీయం అని చెప్పారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న ప్రజాప్రతినిధులను గౌరవించడం యూత్ కాంగ్రెస్ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. యువత ముందుకు వస్తేనే సమాజంలో మార్పు సాధ్యమని, ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడు ముందుంటుందని దృఢంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ....ఆది శ్రీనివాస్ ప్రోత్సాహం, న్యాత నవీన్ చొరవతో ఈ కార్యక్రమం విజయవంతమైందని కొనియాడారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం ప్రజాస్వామ్యానికి బలాన్ని ఇస్తుందని తెలిపారు. కౌన్సిలర్లు కూడా తమ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను వివరించి, యూత్ కాంగ్రెస్ ఈ విధంగా గౌరవించడం తమకు మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎన్నారం సాగర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కి సునీల్, సయీద్ పాషా, సందెల శేషు కుమార్, శ్రీనివాస్, దయ్యాల జాన్, మ్యాదరి మ్యాదరి జాన్,సన్నీ, నివాస్, వసంత్, జేమ్స్, విష్ణు, లక్కీ, అంజి, తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కృష్ణవేణిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



వాస్తవం : రామగిరి

కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో పన్నూరు లో గల సాయిరాం గార్డెన్స్ లో యూకేజీ నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పిల్లలు చేసిన సాంస్కృతిక కూచిపూడి నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి,ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు రంజిత్ రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్వరగా పూర్తి చేయండి



## మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి

వాస్తవం : జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ?రహమత్ నగర్ డివిజన్ కమల నగర్, బాపూజీ నగర్‌లో పర్యటించి బస్తీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి శనివారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మధు, డివిజన్ నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ నారాయణ పాఠశాలలో స్నాతకోత్సవ వేడుకలు



వాస్తవం : రాజేంద్రనగర్

అత్తాపూర్ నారాయణ పాఠశాలలో ఈ కిడ్స్, ఈ చాంప్స్ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శైశవం నుండి ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న విజయాలను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్స్ శ్రీకాంత్, ఫర్హానా, రష్మిక హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు ఏదైనా ఒక నైపుణ్యాన్ని నేర్చుకోవాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ మధుమతి మాట్లాడుతూ...విలువలతో కూడిన విద్యను అందించడం అత్యంత ముఖ్యమని అన్నారు. దీనికి పేరెంట్స్ సహకారం ఎంతో అవసరం అని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులకు పట్టాలు, ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ నైలా, సమీనా అకాడమిక్ డీన్ నరసింహ, కోఆర్డినేటర్స్ శ్రీకాంత్, ఫర్హానా, రష్మిక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.